చెరువుల సుందరీకరణే ధ్యేయం



ఎల్లమ్మచెరువు వద్ద పనులను పరిశీలిస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మచెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనుల్లో భాగంగా రూ2.74 కోట్లతో చెరువులో మురుగునీరు కలవకుండా చేపడుతున్న మురుగునీటి మళ్లింపు పైపు లైన్ నిర్మాణం పనులను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

చెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, చెరువులో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజీ వ్యవస్థ మళ్లింపు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలన్నారు. చెరువు పరిసర కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. చక్కటి ఆహ్లాదకరంగా చెరువును మార్చి ప్రజలు వచ్చి సేద తీరేలా చేస్తామన్నారు. చెరువులను సంరక్షించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, చెరువు చుట్టు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువును సంరక్షిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

భారతీనగర్ డివిజన్ ఎంఐజీ కాలనీకి చెందిన సాయినాథ్ వైద్యచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. అతనికి మంజూరైన రూ.18వేల చెక్కును గురువారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ లబ్దిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

ఆలయ అభివృద్ధికి రూ.50వేల విరాళం

● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత

హైదర్‌నగర్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీలోని నాగలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి స్థల సేకరణలో భాగంగా రూ.50వేల విరాళాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్ నేత అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని రూ.50వేల విరాళం అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, అరుణ్, నాయకులు మహేష్, వెంకటకృష్ణ, సుధాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ కమిటీకి రూ.50వేలు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్ నేత

ప్రధాని పనితీరుకు ప్రజలు ఆకర్షితులవుతున్నారు

చందానగర్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): రోజురోజుకు బీజేపీ బలపడుతుందని, దేశ ప్రధాని నరేంద్రమోదీ పనితీరుకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ అన్నారు.



సభ్యత్వాలను అందజేస్తున్న రవికుమార్ యాదవ్

గురువారం చందానగర్ పీజేఆర్ స్టేడియం వద్ద బీజేపీ నాయకులు ఫిరంగి మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి రవికుమార్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వాలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా సభ్యత్వాలు చేయిస్తున్నారని అభినందించారు. అధిష్టానం ఇచ్చిన టార్గెట్ ఇప్పటికే పూర్తి చేశామని, రాష్ట్రంలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం సభ్యత్వంలో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శాంతి, భూషణ్‌రెడ్డి, రాజు, సుధాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన

● కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన చేపడితే ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ లభిస్తుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. 2016లో డివిజన్ పరిధిలోని సురభికాలనీలో కార్పొరేటర్ తన సొంత ఖర్చులతో ప్రభుత్వ పాఠశాల నిర్మాణం చేపట్టి తనవంతుగా విద్యాభివృద్ధికి సహకారం అందిస్తున్నారు. ఇక్కడ పదిమంది విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాలలో ప్రస్తుతం 480మంది చదువుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. సోషల్ వెల్ఫేర్‌బోర్డు చైర్‌పర్సన్ రాగం సుజాత సహాయ సహకారంతో పాఠశాల భవనం నిర్మించడం జరిగిందని, ఇక్కడ చదువుకునే వారంత పేదవారేనని అందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. పాఠశాల కమిషన్ చైర్మన్ ఆకుల మురళీని సంప్రదించి పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని విజ్ఞప్తి చేయగా ఆయన స్పందించి వెంటనే ఆరుగురు ఉపాధ్యాయులను నియమించారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా పాఠశాలలకు వచ్చిన ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ బస్వరాజ్, వైస్ చైర్మన్ సుమలత, వార్డు మెంబర్ శ్రీకళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

ఘనంగా పౌర్ణమి పూజలు

ఖైల్‌కాలనీ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): శరత్ పౌర్ణమి పర్వదినం సందర్భంగా బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో గురువారం నిత్య పూజలతో పాటు విశేష అభిషేకాలను నిర్వహించారు. అశ్వీయుజ పౌర్ణమి సందర్భంగా లక్ష్మీ అమ్మవారికి విశేష ఫల పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, కుంకుమ పూజలు, ఆరాధన ఉత్సవాన్ని శాస్త్రోత్తంగా జరిగింది. దేవాలయ ప్రధాన అర్చకుడు భార్గవ్, వేద పండితుల ఆధ్వర్యంలో లలితా సహస్ర నామార్చనలు జరగగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



విశేష అలంకరణలో దర్శనమిచ్చిన లక్ష్మీ అమ్మవారు

కాలనీల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు

కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

ఖైల్‌కాలనీ, అక్టోబరు 17 (ఆంధ్రజోతి): ఎంఐజీకాలనీలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి తెలిపారు. రిమూవల్ ఆఫ్ లెగసీ వేస్ట్ పేరిట 21 రోజులు జరిగే ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని కాలనీలో ప్రారంభించి, పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను చేపట్టారు.

పార్కులు, ఖాళీ ప్రదేశాలు, ప్రధానరోడ్లకు ఇరువైపులా నిర్మాణ వ్యర్థాలను వేసి పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని పేర్కొన్నారు. ఇళ్లలోని చెత్తను బయట వేయకుండా స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని సూచించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, ఇష్టానుసారంగా రోడ్లపై, పక్కన చెత్తవేయడం వల్ల అనారోగ్యానికి, అంటువ్యాధులకు గురవుతారని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే భారీ జరిమానాతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిలావత్, చిన్నా, వెంకట్‌రెడ్డి, కృష్ణయ్య, కుమార్, జీహెచ్‌ఎంసీ ఏఎంహెచ్ఓ శ్రీకాంత్‌రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్లు వెంకటేష్, భరత్, కాలనీ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం ఎన్నిక

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి మండలం ఆర్య వైశ్య సం ఘం నూతన కార్యవర్గం గురువారం కేపీహెచ్‌బీలో ఏకగ్రీవంగా ఎన్నికైంది. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ చెరుకు కుమారస్వామి అధ్యక్షతన నూతన అధ్యక్షుడు దుద్దిళ్ల పుల్లయ్యగుప్తా, ప్రధాన కార్యదర్శి లగిశెట్టి వేణు, కోశాధికారి బిలగంటి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు నూతన అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఉప్పల చంద్రశేఖర్, కూకట్‌పల్లి మాజీ అధ్యక్షులు పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు దుద్దిళ్ల పుల్లయ్య గుప్తా తదితరులు

కాలేజీ అభివృద్ధి, సౌకర్యాల కల్పనకు సహకారం అందిస్తా

● జిల్లా పరిషత్ చైర్మన్ సునీత

ఖైల్‌కాలనీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తూ, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోటీ పడుతున్నారని రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ సునీత పేర్కొన్నారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీని సందర్శించి, ఉపాధ్యాయులు విద్యార్థులతో సమావేశమయ్యారు. తాను కూడా ఇదే కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశానని, ఇక్కడి కాలేజీ తన ఉన్నతికి నాంది పలికిందన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, మంచి ఫలితాలను సాధిస్తారన్నారు. కాలేజీ అభివృద్ధి, విద్యార్థులకు సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపల్ రవీందర్‌ను కోరారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు సహకారం అందించాలి

● బీహెచ్‌ఈఎల్ యాజమాన్యానికి ఎమ్మెల్యే వినతి

ఖైల్‌కాలనీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం..అభివృద్ధి పనులకు బీహెచ్‌ఈఎల్ యాజమాన్యం సహకారం అందించాలని కోరుతూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.బి.రాజాకు వినతిపత్రాన్ని అందచేశారు. కాలనీలో పరిపాలన భవనంలో ఉన్నతాధికారులతో కలిసి పలు సమస్యలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతుండగా ఎస్టేట్ అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. విద్యుత్‌నగర్‌లో అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణం, కాలనీ ముఖద్వారం వద్ద గల దేవాలయానికి వెళ్ళే రహదారిని మూసివేయడం, అన్నమయ్య కాలనీ, బిమ్యాక్ సొసైటీ వద్ద రహదారుల మరమ్మత్తుల పనులకు అడ్డంకులు సృష్టించడం సబబుకాదన్నారు. ఎస్టేట్ అధికారుల అభ్యంతరాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయంపై ఈడీ కె.బి. రాజా సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, నాయకులు సోమిరెడ్డి, బాబీ, రవీందర్, శ్రీధర్, సొసైటీ అధ్యక్షుడు అజీం, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సుజిత్‌మోహన్‌కు సన్మానం

హైదర్‌నగర్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పాపిరెడ్డినగర్ కాలనీకి చెందిన సుజిత్ మోహన్‌కు ఇటీవల నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, డాక్టరేట్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ అవార్డులు రావడంతో సుజిత్ మోహన్‌ను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏదో ఒక లక్ష్యం పెట్టుకొని విజయం సాధించాలని, లక్ష్యం నెరవేరే వరకు విశ్రమించకూడదన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న మార్గాల్లో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సింగిరెడ్డి భూపాల్‌రెడ్డి, ఎల్లం నాయుడు, సతీష్‌గుప్త, శ్రీకాంత్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



సుజిత్‌మోహన్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే

హజరత్‌అలీ సేవలు మరువలేనివి



హజరత్‌అలీ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఐలయ్యగౌడ్

జీడిమెట్ల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజల మనిషి సయ్యద్ హజరత్‌అలీ సేవలు మరువలేనివని ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్యగౌడ్ అన్నారు. జగద్గిరిగుట్ట మగ్దూమ్‌నగర్‌కు చెందిన హజరత్‌అలీ మృతికి ఐలయ్య సంతాపం ప్రకటించారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. జనార్దన్, యాదగిరి, శేఖర్, యాదగిరి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పవర్‌లిఫ్టింగ్‌లో ఇద్దరికి స్వర్ణాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): డబ్ల్యూపీసీ తెలంగాణ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో సూరినేని తపస్య రావు, ఎ.అభినయ స్వర్ణ పతకాలు కొల్లగొట్టారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ పోటీల్లో ఆక్స్‌ఫోర్డ్ స్కూల్ విద్యార్థిని తపస్య రావు 38 కిలోల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణం సాధించింది. అభినయ (డార్విన్ నెక్ట్స్ జనరేషన్ స్కూల్) జూనియర్ కేటగిరీ 52 కిలోల విభాగంలో పసిడి పతకం కైవసం చేసుకుంది. ఈ ప్రదర్శనతో ఇరువురు లిఫ్టర్లు జాతీయ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌కు అర్హత సాధించారు. వీరిని రాష్ట్ర పవర్‌లిఫ్టింగ్ సంఘం అధ్యక్షురాలు ఇంటూరి రేఖ అభినందించారు.



తపస్య



లులు మాల్‌లో కేక్ మిక్సింగ్‌లో చెఫ్‌లు, మాల్ అధికారులు

లులు మాల్‌లో కేక్ మిక్సింగ్

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీలోని లులు మాల్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం కేక్ మిక్సింగ్ కార్యక్రమం నిర్వహించారు. చెఫ్‌లు సంజయ్ తుమ్మా, విక్రమ్‌సింహ, ప్రణవ్ కలిసి చేసిన మిక్సింగ్‌లో మాల్ రీజనల్ డైరెక్టర్ అబ్దుల్ ఖదీర్ పాల్గొన్నారు. ఈసారి 25 వేలకు పైగా కేక్ మిక్సింగ్ చేయడం సంతోషంగా ఉందన్నారు.

పేదలకు ప్రభుత్వ పథకాలు అందించాలి

దుండిగల్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపల్‌లో అధికారులు బీఆర్‌ఎస్ తొత్తులుగా మారి, ఇంకా బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉన్నారని కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్‌గౌడ్ అన్నారు. కొంపల్లి మున్సిపల్‌లో ఏఎం ఆర్ గార్డెన్‌లో ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ కమిటీ సభ్యులు ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీల్లో రూ. 2వేల 5 వందల మహాలక్ష్మి, రూ. 5 వందల గ్యాస్ సిలెండర్‌లు, యువవికాసం పథకానికి రూ. 4వేలు, రైతుబరోసాగృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను అమలు చేశారన్నారు. మున్సిపల్‌లోని ప్రతీ వార్డుల్లో నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు చేరే విధంగా నాయకులు కృషి చెయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శివకుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ జెమ్మిదేవేందర్, పాక్స్ డైరెక్టర్ నరేందర్, వార్డు సభ్యులు కావలి గోపాల్, సన్నా శ్రీనివాస్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఇబ్రహీమ్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నాగరాజుయాదవ్ పాల్గొన్నారు.

అధికారిక సమావేశంలో మేయర్, కార్పొరేటర్ల భర్తలు

నిజాంపేట్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో గురువారం జరిగిన అధికారిక సమావేశంలో మేయర్ భర్త గోపాల్‌రెడ్డితో పాటు మరో ఇద్దరు కార్పొరేటర్ల భర్తలు వెంగయ్య చౌదరి, జగన్ యాదవ్ పాల్గొనడం చర్చ నీయాంశంగా మారింది. నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలారెడ్డి అధ్యక్షతన డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ కార్పొరేటర్లు, అధికారులతో గురువారం పెండింగ్ దశలో ఉన్న పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ఆగం పాండు, శ్రీరాములు, వీరేందర్‌రెడ్డి, కాసాని సుధాకర్, దివాకర్, మహిళా కార్పొరేటర్లు ఈ సమా వేశంలో పాల్గొన్నారు.



అధికారిక సమావేశంలో అనధికారిక నాయకులు

నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలారెడ్డి, డిప్యూటీ మేయర్ అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో అధికారులు, కార్పొరేటర్లు మాత్రమే పాల్గొనాలి. కానీ ఇక్కడ మేయర్ భర్త కొలన్ గోపాల్‌రెడ్డి, 13వ డివిజన్ కార్పొరేటర్ భర్త జగన్‌యాదవ్, 14వ డివిజన్ కార్పొరేటర్ రాజేశ్వరి భర్త వెంగయ్య చౌదరి అనధికారి కంగా, అధికారిక కార్యక్రమంలో పాల్గొనడం చర్చకు దారితీస్తోంది.

లోపల సమావేశం జరుగుతున్న సమయంలోనే ఈ ముగ్గురు ఈ కార్యక్రమంలో పాల్గొనడంపై ఇదేం సమావేశమంటూ ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది.



వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న డీసీ మోహన్‌రెడ్డి తదితరులు

మహర్షి వాల్మీకి జయంతి

చందానగర్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను చందానగర్ సర్కిల్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ కమిషనర్ మోహన్‌రెడ్డి హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను ఆయన వివరించారు. కార్యక్రమంలో ఈఈ రాజు, ఏఎంసీ విజయ్‌కుమార్, కృష్ణ, ఎఎంహెచ్ఓ రవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించాలి

చందానగర్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): భక్తిభావం క్రమశిక్షణ జీవితానికి నిదర్శనమని అయ్యప్ప ఆలయ గురుస్వామి ప్రసాద్ అన్నారు. చందానగర్‌కు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు గురువారం అయ్యప్ప ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతనతో లక్ష్యాన్ని సాధించవచ్చని, చిన్నారుల్లో బాల్యదశ నుంచి ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఆలయంలో ఆధ్యాత్మికతను గురించి చిన్నారులకు వివరిస్తున్న ప్రసాద్ గురుస్వామి



బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ నేత శంభీపూర్‌కృష్ణ - దుండిగల్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి)

పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కరించండి



వీవీ ఎన్‌క్లేవ్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ నర్సింహ్మాయాదవ్

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని సకాలంలో పూర్తి చేయాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్ అధికారులకు సూచించారు. గురువారం ఉదయం ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధిలోని వీవీ ఎన్‌క్లేవ్‌లో జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు తదితర సమస్యలున్నాయని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఉష, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, కాలనీవాసులు నారాయణరావు, వేణుగోపాల్, సుధాకర్, విజయ్‌కుమార్, మల్లేష్ యాదవ్, చందుయాదవ్ పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ వార్షిక వేడుకలు

ఫతేనగర్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట, ఫతేనగర్‌లో పోచమ్మ ఆలయ వార్షిక వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు, కమిటీ స భ్యులు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, గౌసొద్దీన్, వేణు, రాము, విష్ణు పాల్గొన్నారు.

సమాజంలో కవులు, కళాకారుల పాత్ర కీలకం

గచ్చిబౌలి, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): సమాజంలో కవులు, కళాకారుల పాత్ర కీలకమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి సాహి తీ, సాంస్కృతిక కళాసేవా సమితి నిర్వహించిన కవి సమ్మేళనం, ఇష్టాగోష్టి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహితీ, సాంస్కృతిక కళాసేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడంలో కవులు, కళాకారులు, రచయితల పాత్ర కీలకమని అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడం కళాకారుల స్ఫూర్తికి నిదర్శనమన్నారు. సమావేశంలో ఏపీ గనులశాఖ విశ్రాంత డైరెక్టర్ డి.రాజగోపాల్, పారిశ్రామికవేత్త వినోద్ గౌడ్, రామస్వామియాదవ్, ఉషారాణి, నారాయణ, జయప్రకాశ్‌గుప్త, కవులు, కళాకారులు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం కవిసమ్మేళనం, ఇష్టాగోష్టి కార్యక్రమంలో పాల్గొన్న కవులను జగదీశ్వర్‌గౌడ్ ఘనంగా సత్కరించారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ఫ్లెక్సీ

దుండిగల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీ దర్శనం ఇస్తోంది. అన్ని వర్గాలు, నాయకులు, కార్యకర్తలకు మున్సిపల్ కార్యాలయం ప్రతీ చిన్న పనికి వేదికగా ఉంటోంది. మామూలుగా వీధిలో గాని, రోడ్డు మీద గాని ఎవరైన తమ అవసరం కోసం ఫ్లెక్సీలు వేస్తే ఆగమేఘాల మీద సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ ఆదేశాలంటూ తొలగిస్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా కూడా ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ ఫ్లెక్సీలను తొలగింపజేయడంలో నిర్లక్ష్యం ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది.

సమస్యలను పరిష్కరించండి: 2బీహెచ్‌కే అసోసియేషన్

ఖైరతాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ఇందిరానగర్ రెండు పడకల ఇళ్ల సముదాయంలో ఇంటింటికి సర్వే నిర్వహించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం అధికారులు గురువారం ఇక్కడి సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ నోడల్ అధికారి శ్రవణ్‌కుమార్, సిటీ లెవల్ టెక్నికల్ సెల్ అధికారిణి నూర్జహాన్, కిషోర్‌లు లబ్దిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డీబీ అనిల్, ప్రతినిధులు సమస్యలతో కూడిన వినతిపత్రం అధికారులకు సమర్పించారు. ఇళ్లను తమకు అప్పగించి 2 ఏళ్లు గడచినా ఇప్పటివరకు ఇంటి చిరునామా ఇవ్వలేదని, మున్సిపల్ డోర్ నంబరు లేక ఆధార్ కార్డులను, రేషన్ కార్డులను పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీరు సరిపడా అందడంలేదని, సమయపాలన లేకుండా ఇష్టానుసారంగా నీరు సరిపడా వదలడంలేదని, ఈ విషయమై నిర్ణయం తీసుకోవాలని కోరారు. బ్లాక్‌డితో పాటు పలు చోట్ల 2బీహెచ్‌కేకు చెందిన స్థలం కబ్జాకు గురవుతోందని తెలిపారు. 210 ఇళ్లకు ఒకే ఒక బోర్ ఉన్నదని, మరో పవర్ బోర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జనరేటర్లను పెట్టినా వాటికి కనెక్షన్లు ఇవ్వలేదని, వీటి స్థానంలో సోలార్ పవర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

కేపీహెచ్‌బీలో వాల్మీకి మహర్షి జయంతి


వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బండి రమేష్, శేరి సతీష్‌రెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దొడ్డి రంగస్వామి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్, ఫణీంద్ర, పొడుగు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం ఎన్నిక


ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు దుద్దిళ్ల పుల్లయ్యగుప్తా తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి మండలం ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం గురువారం కేపీహెచ్‌బీలో ఏకగ్రీవంగా ఎన్నికైంది. వాసవీకన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ చెరుకు కుమారస్వామి అధ్యక్షతన నూతన అధ్యక్షుడు దుద్దిళ్ల పుల్లయ్యగుప్తా, ప్రధాన కార్యదర్శి లగిశెట్టి వేణు, కోశాధికారి బిలగంటి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు నూతన అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఉప్పల చంద్రశేఖర్, కూకట్‌పల్లి మాజీ అధ్యక్షులు పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

లులు మాల్‌లో కేక్ మిక్సింగ్


లులు మాల్‌లో కేక్ మిక్సింగ్‌లో చెఫ్‌లు, మాల్ అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీలోని లులు మాల్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం కేక్ మిక్సింగ్ కార్యక్రమం నిర్వహించారు. చెఫ్‌లు సంజయ్ తుమ్మా, విక్రమ్‌సింహ, ప్రణవ్ కలిసి చేసిన మిక్సింగ్‌లో మాల్ రీజనల్ డైరెక్టర్ అబ్దుల్ ఖదీర్ పాల్గొన్నారు. ఈసారి 25 వేలకు పైగా కేక్ మిక్సింగ్ చేయడం సంతోషంగా ఉందన్నారు.


ఆలయ కమిటీ సభ్యులకు రూ.50వేలు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత

ఆలయ అభివృద్ధికి రూ.50వేల విరాళం

హైదర్‌నగర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీలోని నాగలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి స్థల సేకరణలో భాగంగా రూ.50 వేల విరాళాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేశ్‌నేత గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని రూ.50వేల విరాళం అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, అరుణ్, నాయకులు మహేష్, వెంకటకృష్ణ, సుధాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని పనితీరుకు ఆకర్షితులవుతున్న ప్రజలు


సభ్యత్వాన్ని అందజేస్తున్న రవికుమార్‌యాదవ్

చందానగర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రోజురోజుకు బీజేపీ బలపడుతోందని, ప్రధాని నరేంద్రమోదీ పనితీరుకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. గురువారం చందానగర్ పీజేఆర్ స్టేడియం వద్ద బీజేపీ నాయకులు ఫిరంగి మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి రవికుమార్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వాలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా సభ్యత్వాలు చేయిస్తున్నారని అభినందించారు. అధిష్ఠానం ఇచ్చిన టార్గెట్ ఇప్పటికే పూర్తిచేశామని, రాష్ట్రంలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం సభ్యత్వంలో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శాంతి, భూషణ్‌రెడ్డి, రాజు, సుధాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఐజీలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు

ఖైల్‌కాలనీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎంఐజీకాలనీలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి తెలిపారు. రిమూవల్ ఆఫ్ లెగసీ వేస్ట్ పేరిట 21 రోజులు జరిగే ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని కాలనీలో ప్రారంభించి, పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను చేపట్టారు. పార్కులు, ఖాళీ ప్రదేశాలు, ప్రధాన రోడ్లకిరువైపులా నిర్మాణ వ్యర్థాలను వేసి పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని పేర్కొన్నారు. ఇళ్లలోని చెత్తను బయట వేయకుండా స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, ఇష్టానుసారంగా రోడ్లపై, పక్కన చెత్తవేయడం వల్ల అనారోగ్యానికి, అంటువ్యాధులకు గురవుతారని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. తిలావత్, చిన్నా, వెంకటరెడ్డి, కృష్ణయ్య, కుమార్, జీహెచ్ఎంసీ ఏఎంహెచ్ఓ శ్రీకాంత్‌రెడ్డి, భరత్, కాలనీ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

చెత్త తరలింపు రిక్షాల పంపిణీ


రిక్షాలను పంపిణీ చేస్తున్న డీసీ మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గాజులరామారం సర్కిల్ ఉపకమిషనర్ మల్లారెడ్డి సూచించారు. గురువారం సర్కిల్ కార్యాలయం ఆవరణలో పారిశుధ్య కార్మికులకు దాదాపు 50 చెత్త తరలింపు రిక్షాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గంజేందర్‌బాబు, చందర్ తదితరులు పాల్గొన్నారు.

నాలాలో రసాయనాలు

- ఘాటు వాసనలతో ప్రజల ఉక్కిరిబిక్కిరి
- చర్మ సమస్యల బారిన నాలా పరీవాహక ప్రజలు


కార్మికనగర్ వద్ద నాలాలో నలుపురంగులో ప్రవహిస్తున్న రసాయనాలు

బాలానగర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అధికారుల పర్యవేక్షణా లోపం ప్రజలకు శాపంగా మారింది. కొందరు పరిశ్రమల నిర్వాహకులు గుట్టుచప్పుడు కాకుండా పరిశ్రమలకు సంబంధించిన వ్యర్థ రసాయనాలను నాలాల్లో డంప్ చేస్తున్నారు. దీంతో నాలాల నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. ఈ వాసనల కారణంగా నాలా పరీవాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూకట్‌పల్లి నుంచి జింకలవాడ, కార్మికనగర్, దీనదయాల్‌నగర్ మీదుగా నాలా ప్రవహిస్తోంది. అదే విధంగా జీడిమెట్ల సుభాష్‌నగర్ నుంచి బాలానగర్ నవజీవన్‌నగర్, కల్యాణ్‌నగర్, సాయినగర్, వినాయకనగర్ మీదుగా ప్రవహించే నాలాల్లో కొందరు పరిశ్రమల నిర్వాహకులు వ్యర్థ రసాయనాలను డంపింగ్ చేస్తున్నారు. దీంతో నాలాలో మురుగునీరు రంగు మారి ఘాటైన వాసనలు వెదజల్లుతోందని వినాయకనగర్‌వాసులు ఆరోపిస్తున్నారు. వర్షాలు పడినప్పుడు, సెలవు దినాల్లో రసాయన వ్యర్థాలను డంపింగ్ చేసే పరిశ్రమల నిర్వాహకులు కొద్ది రోజులుగా రాత్రికిరాత్రే రసాయనాలను డంపి చేస్తున్నారని దీనదయాల్‌నగర్ బస్తీవాసులు ఆరోపిస్తున్నారు. ఘాటైన రసాయన వాసనల కారణంగా ఊపిరాడక పోగా కళ్ల మంటలు వస్తున్నాయని నాలా పరీవాహక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలాలకు సమీపంలో నిర్మానుష్య ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్లను నిలిపినట్లు ఉంచి యాసిడ్, ఆల్కహాల్, స్పిరిట్ వంటి వాటిని రాత్రిళ్లు నాలాలోకి వదులుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాలాల్లో ప్రవహించే వ్యర్థ రసాయనాలతో బోరు నీళ్ల రంగు మారుతున్నాయని బస్తీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యర్థ రసాయనాల డంపింగ్‌కు పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టి తమ ఆరోగ్యానికి భద్రత కల్పించాలని బస్తీవాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వాసనతో ఇళ్లలో ఉండలేకపోతున్నాం



అర్ధరాత్రి దాటితే నాలా నుంచి ఘాటైన వాసనలు వస్తున్నాయి. ఒకప్పుడు వర్షాలు కురిసినప్పుడు మాత్రమే ఈ సమస్య ఉండేది. దసరా సెలవుల్లో ఈ సమస్య రెట్టింపయ్యింది. రెండు మూడు రోజులుగా అర్ధరాత్రి దాటాక కొందరు తమ పరిశ్రమలకు సంబంధించిన వ్యర్థాలు నాలాలో వదులుతున్నారు. ఈ రసాయనాల వల్ల ఒంటిపై దద్దుర్లు, దురదలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రసాయన వ్యర్థాలను నాలాలో వదులుతున్న వారిని గుర్తించి వారిపై కఠినమైన చర్యలు చేపట్టాలి.

- కాసుల మహేందర్, దీనదయాల్‌నగర్ బస్తీ అధ్యక్షుడు, ఫతేనగర్

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి.

టమాట	రూ.43	ఉల్లిగడ్డ	రూ.45
వంకాయ	రూ.35	మామిడికాయ	రూ.15-20
బెండకాయ	రూ.55	అరటికాయ	రూ.8-9
పచ్చిమిర్చి	రూ.40	చామగడ్డ	రూ.40
బజ్జి మిర్చి	రూ.85	ముల్లంగి	రూ.4-5
కాకరకాయ	రూ.35	చిలగడదుంప	రూ.35
బీరకాయ	రూ.45	గుమ్మడికాయ	రూ.30
క్యాబేజీ	రూ.26	నిమ్మకాయలు	రూ.50-60
బీన్స్	రూ.125	మునగకాయలు	రూ.8-10
క్యారెట్	రూ.53	బొప్పాయి	రూ.40
గోబిపువ్వు	రూ.23	పుట్టగొడుగులు	రూ.40
దొండకాయ	రూ.35	ఎండుమిర్చి	రూ.220
చిక్కుడుకాయ	రూ.65	అల్లం	రూ.160
గోరుచిక్కుడు	రూ.40	వెల్లుల్లి	రూ.360
బీట్‌రూట్	రూ.32	చింతపండు	రూ.140
క్యాప్సికం	రూ.70	పండుమిర్చి	రూ.80
ఆలుగడ్డ	రూ.37	ఉసిరి	రూ.80
కీర	రూ.23	కరివేపాకు	రూ.60
దోసకాయ	రూ.35	పర్వల్	రూ.45
సొరకాయ	రూ.25	పల్లికాయ	రూ.65
పొట్లకాయ	రూ.23	లోబా	రూ.35
కంద	రూ.60	ఆ కాకరకాయ	రూ.100
ఉల్లిపొరక	రూ.45		

ఈ ధరలు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

పోచమ్మ ఆలయ వార్షిక వేడుకలు


అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ఫతేనగర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట, ఫతేనగర్‌లో ఉన్న పోచమ్మ ఆలయ వార్షిక వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కృష్ణారావుకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, గౌసొద్దీన్, వేణు, రాము, విష్ణు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలను పరిష్కరించండి


పీపీ ఎన్‌క్లేవ్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ నర్సింహ్మాయాదవ్

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని సకాలంలో పూర్తి చేయాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్ అధికారులకు సూచించారు. గురువారం ఉదయం ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధిలోని పీపీ ఎన్‌క్లేవ్‌లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు తదితర సమస్యలున్నాయని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఉష, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, కాలనీవాసులు నారాయణరావు, వేణుగోపాల్, సుధాకర్, విజయ్‌కుమార్, మల్లేష్ యాదవ్, చందుయాదవ్ పాల్గొన్నారు.

క్యాన్సర్, గుండెపోటుపై గ్లోబల్ హెల్త్ సమ్మిట్

ఆపీ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కత్తుల


సమావేశంలో మాట్లాడుతున్న ఆపీ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కత్తుల

బర్కత్‌పుర, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్, గుండెపోటును తగ్గించే లక్ష్యంగా ఈ నెల 18, 19, 20 తేదీలలో న్యూఢిల్లీలోని మెరిడియన్ హోటల్‌లో 18వ గ్లోబల్ హెల్త్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ (ఆపీ) అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కత్తుల తెలిపారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత్‌లో క్యాన్సర్, గుండెపోటు బాధితుల సంఖ్య పెరుగుతోందని, ఇది ఆందోళన కరమన్నారు. కలుషిత ఆహారాలు, పాన్, గుట్కా, మద్యం వల్ల క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యం కూడా ఇందుకు కారణమని వ్యాయామం, మంచి ఆహారం తీసుకోవడం ద్వారానే క్యాన్సర్, గుండెపోటు వ్యాధులను నివారించుకోవచ్చని అన్నారు. న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న గ్లోబల్ హెల్త్ సమ్మిట్‌లో ప్రపంచవ్యాప్తంగా వివిధ వైద్య విభాగాలలో నిష్ణాతులైన భారతీయ వైద్య నిపుణులు, వైద్య పరిశోధకులు, వైద్య విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు.

పరిశోధకులు దేశంలో క్యాన్సర్, గుండెపోటు జబ్బులపై జన్యుపరమైన అంశాలు, వాతావరణ పరిస్థితులు తదితర వాటిపై పరిశోధన పత్రాలు సమర్పిస్తారని ఆయన తెలిపారు. ఈ గ్లోబల్ హెల్త్ సమ్మిట్‌లో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్‌నడ్డా తదితరులు పాల్గొంటారని తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

దుండిగల్, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొంపల్లి మున్సిపల్‌లోని రూ.61 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షలతో 10వ వార్డులో పార్కు సుందరీకరణ, రూ.10 లక్షలతో 14వ వార్డులో ఓపెన్ జిమ్ ఏర్పాటు, 15వ వార్డులో సీసీ రోడ్డు, 17వ వార్డులో రూ.24 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు దేవేందర్‌యాదవ్, తెల్ల కృష్ణవేణి వినోద్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన

- కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన చేపడితే ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ లభిస్తుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. 2016లో డివిజన్ పరిధిలోని సురభికాలనీలో కార్పొరేటర్ తన సొంత ఖర్చులతో ప్రభుత్వ పాఠశాల నిర్మాణం చేపట్టి తనవంతుగా విద్యాభివృద్ధికి సహకారం అందిస్తున్నారు. ఇక్కడ పదిమంది విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాలలో ప్రస్తుతం 480మంది చదువుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. సోషల్ వెల్ఫేర్‌బోర్డు చైర్‌పర్సన్ రాగం సుజాత సహాయ సహకారంతో పాఠశాల భవనం నిర్మించడం జరిగిందని, ఇక్కడ చదువుకునే వారంత పేదవారేనని అందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. పాఠశాల కమిషన్ చైర్మన్ ఆకుల మురళీని సంప్రదించి పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని విజ్ఞప్తి చేయగా ఆయన స్పందించి వెంటనే ఆరుగురు ఉపాధ్యాయులను నియమించారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా పాఠశాలలకు వచ్చిన ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ బస్వరాజ్, వైస్ చైర్మన్ సుమలత, వార్డు మెంబర్ శ్రీకళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

జేఎన్‌టీయూలో ఆరుగురికి రూ.9.5 లక్షల ప్యాకేజీ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ క్యాంపస్ విద్యార్థినులు చక్కటి ప్రతిభ కనబర్చారు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇన్ఫోసిస్ నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో మొత్తం ఆరుగురు ఎంపిక కాగా, ఇందులో ఐదుగురు విద్యార్థినులే కావడం విశేషం. ఏడాదికి రూ.9.5 లక్షల వేతన ప్యాకేజీతో వారంతా బీటెక్ పూర్తి కాకమునుపే ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సెలక్షన్లకు మొత్తం 483 మంది విద్యార్థులు రాగా, ఇందులో బీటెక్ విద్యార్థులు 234 మంది, ఎంటెక్/ఎంసీఏ విద్యార్థులు 249 మంది హాజరయ్యారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, ఆచార్యులు, ఉన్నతాధికారులు అభినందించారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ఫ్లెక్సీ

- పట్టించుకోని కమిషనర్


కొంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఫ్లెక్సీ

దుండిగల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీ దర్శనం ఇస్తోంది. అన్ని వర్గాలు, నాయకులు, కార్యకర్తలకు మున్సిపల్ కార్యాలయం ప్రతీ చిన్న పనికి వేదికగా ఉంటోంది. మామూలుగా వీధిలో గాని, రోడ్డు మీద గాని ఎవరైన తమ అవసరం కోసం ఫ్లెక్సీలు వేస్తే ఆగమేఘాల మీద సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ ఆదేశాలంటూ తొలగిస్తారు. కొంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పా టు చేసిని ఫ్లెక్సీల తొలగింపుపై నిబంధనలు పాటించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు.

ఆసియా కిక్ బాక్సింగ్‌లో శ్రీహరికి కాంస్య పతకం


కాంస్య పతకం గెలుచుకున్న శ్రీహరి

పంజాగుట్ట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కంబోడియా దేశంలోని నమ్‌పెన్‌లో ఇటీవల జరిగిన ఆసియా కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలో అమీర్‌పేట్‌కు చెందిన కిక్ బాక్సర్ శ్రీహరి కాంస్య పతకం గెలుచుకున్నాడు. నగరంలోని షాడో కిక్ బాక్సింగ్‌లో కోచ్ అక్షయ్ కుమార్ జోషి ఆధ్వర్యంలో శ్రీహరి కిక్ బాక్సింగ్‌లో శిక్షణ పొందాడు. తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో బంగారు, రజత పతకాలు, గోవాలో జరిగిన వాకో ఇండియా నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలో పతకం సాధించి ఆసియా కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనడానికి రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించాడు. పశ్చిమ బెంగాల్‌లోని దిఘాలోని అంతర్జాతీయ శిబిరంలో శిక్షణ పొంది ఈ నెల ఆరు నుంచి 13 వరకు కంబోడియాలోని నమ్ పెన్‌లో జరిగిన ఆసియా కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొని కాంస్య పతకం గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

జేఎన్‌టీయూ పీహెచ్‌డీ ప్రవేశాలకు మోక్షం ఎప్పుడో..!

- నోటిఫికేషన్ ఇచ్చి ఎనిమిది నెలలైనా ముగియని ప్రక్రియ
- ఇంటర్వ్యూలు పూర్తయి 10 రోజులైనా ఫలితాల వెల్లడిలో జాప్యం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో పీహెచ్‌డీ ప్రవేశాల ప్రక్రియ అభ్యర్థుల సహనానికి పరీక్ష పెడుతోంది. ఈ ఏడాది జనవరిలో పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ ఇచ్చిన అధికారులు.. ఎనిమిది నెలలుగా ప్రవేశ ప్రక్రియను కొనసా..గిస్తూనే ఉన్నారు. నోటిఫికేషన్ జారీచేసిన ఆర్నెల్ల తర్వాత గత జూలైలో ప్రవేశపరీక్ష నిర్వహించగా, అర్హత పొందిన అభ్యర్థులకు అక్టోబరు 3 నుంచి 7వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూల ప్రక్రియ ముగిసి వారం అయినప్పటికీ మెరిట్ లిస్టును ప్రకటించకపోవడంతో అభ్యర్థులు వర్సిటీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గతంలో జరిగిన పీహెచ్‌డీ ప్రవేశాల ప్రక్రియలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు రాగా, తాజాగా మెరిట్ లిస్ట్ వెల్లడిలో జాప్యంతో ఈ సారైనా సీట్ల కేటాయింపు సక్రమంగా జరుగుతుందో లేదోనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

కొలిక్కిరాని 'టీసీ'ల వ్యవహారం

యూనివర్సిటీలోని అడ్మిషన్ల విభాగం, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్అండ్) విభాగాల మధ్య ఇటీవల ఏర్పడిన 'టీసీ'ల వివాదం ఇంకా పరిష్కారం కాలేదు. వర్సిటీ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేసిన అభ్యర్థులకు, ఆర్ అండ్ డీ విభాగం నుంచి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. మరోవైపు ఒక సబ్జెక్టులో పీహెచ్‌డీ పూర్తి చేసిన అభ్యర్థులు మరొక సబ్జెక్టులో పీహెచ్‌డీ ప్రవేశం పొందాలంటే టీసీ తప్పనిసరి అని అడ్మిషన్ల విభాగం అధికారులు స్పష్టం చేశారు. ఆర్అండ్‌డీ విభాగం సిబ్బంది టీసీలు ఇవ్వక పోవడంతో, సుమారు 10 మంది అభ్యర్థులను అడ్మిషన్ల అధికారులు పెండింగ్‌లో పెట్టారు. చివరాకరికి కొందరు అభ్యర్థులకు టీసీలు లేకున్నా ఇంటర్వ్యూలకు అనుమతించిన అధికారులు, వారి పేర్లను మెరిట్ లిస్టులో పెట్టాలా, వద్దా అని సంశయిస్తున్నట్లు తెలిసింది.



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంబీపూర్‌కృష్ణ - దుండిగల్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి)

హజరత్‌అలీ సేవలు మరువలేనివి



హజరత్‌అలీ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఐలయ్యగౌడ్

జీడిమెట్ల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజల మనిషి సయ్యద్ హజరత్‌అలీ సేవలు మరువలేనివని ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్యగౌడ్ అన్నారు. జగద్గిరిగుట్ట మగ్దూమ్‌నగర్‌కు చెందిన హజరత్‌అలీ మృతికి ఐలయ్య సంతాపం ప్రకటించారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. జనార్దన్, యాదగిరి, శేఖర్, యాదగిరి, వెంకటొరెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల ప్రాణాలకు రక్షణేది!



సాబూరిపరిశ్రమ

- పట్టించుకోని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు
- తనిఖీలు చేయకుండానే నివేదికలు
- మామూళ్ల మత్తులో అధికారులు

నగర శివార్లలోని పరిశ్రమల్లో కార్మికుల ప్రాణాలకు రక్షణ కరువైంది. ఉన్న ఊరుని, కన్నవారిని వదిలి పొట్టకూటి కోసం నగరానికి తరలివస్తున్న కార్మికులు పరిశ్రమల యాజమాన్యాలు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి బలైపోతున్నారు. పరిశ్రమలపై నిత్యం నిఘాపెట్టాల్సిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు మామూళ్ల మత్తులో తూలుతూ కార్మికుల రక్షణను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని ఫలితంగా తరచూ సంభవిస్తున్న ప్రమాదాలతో అనేక మంది కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. దీంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కార్మికుల జీవితాలకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంతో కంపెనీ యాజమాన్యాలు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాయి.



విషవాయువులు పీల్చి మృత్యువాతపడ్డ రామలక్ష్మణ్‌లు(ఫైల్)

జీడిమెట్ల, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): నగర శివార్లలోని జీడిమెట్ల, ఖాజిపల్లి, బొంతపల్లి, పటాన్‌చెరువు, పాశమైలారం, కాటేదాన్, బాలానగర్, గాంధీనగర్, ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడల్లో అనేక పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమల్లో వివిధ రకాల ఉత్పత్తులు అందిస్తుంటాయి. ప్రధానంగా ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడగా పేరొందిన జీడిమెట్ల పారిశ్రామిక వాడలో వేలాది పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు నిత్యం పనిచేస్తుంటారు. బిహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తెలుగు రాష్ట్రాలు, ఒడిశా వంటి ప్రాంతాల నుంచి కార్మికులు బతుకు దెరువుకోసం వలసొచ్చి ఈ పరిశ్రమల్లో పని చేస్తున్నారు. ప్రధానంగా కెమికల్, ఇంజనీరింగ్ పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు సంభవించి అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా ఎస్‌వీ కోపరేటివ్ సొసైటీలో హెటిరోడ్రగ్స్ ఎండీ సోదరుడు ఏర్పాటు చేసిన సాబూరి ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్‌లో ఇద్దరు సోదరులు ఫ్యాబ్రికేషన్ పనికోసం వెళ్లి విష వాయువుల ఘాటుతో ప్రాణాలు కోల్పోయారు. ప్రధానంగా ఈపరిశ్రమ నిర్వహణకు అనుమతి లేకపోయినా కొందరు అక్రమంగా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కంపెనీలోని ట్యాంక్‌లో ఎప్పటి నుంచో నిల్వఉన్న కెమికల్స్‌ను పీల్చి ఈ కార్మికులు మృతి చెందారు. అనేక కంపెనీల్లో అగ్నిప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోతున్నారు.

తనిఖీలు చేయని అధికారులు

ఎప్పటికప్పుడు కంపెనీలో తనిఖీలు నిర్వహించి, వాటి స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు ఎంతో కాలంగా తనిఖీలు చేయడమే మరిచిపోయారన్న అభియోగాలు ఉన్నాయి. ఫలితంగా కంపెనీల్లో సంభవిస్తున్న ప్రమాదాలతో కార్మికుల జీవితాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు అందిస్తున్న అధికారులకు మాత్రం నజరానాలు అందుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.

ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం తక్షణమే పరిశ్రమలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయించి అడ్డదారులు తొక్కుతున్న పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. తక్కువ జీతాలకు వస్తున్నారని నైపుణ్యం లేని కార్మికులను తీసుకుని ప్రమాదకరమైన రియాక్టర్‌లు, ఇతర ప్రాంతాల్లో కార్మికులను వినియోగించుకుంటున్నారు. దీంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పరిశ్రమలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

యాజమాన్యాలతో లాలూచీ

పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించి కార్మికులు మృతి చెందారని తెలిసిన వెంటనే కొందరు కార్మిక నాయకుల ముసుగులో స్థానిక పోలీసులు అండదండలతో కార్మికుల కుటుంబాలను బెదిరించి కంపెనీ యాజమాన్యాలతో లాలూచీపడి కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. అతితక్కువ డబ్బులు ఇప్పించి కేసులు లేకుండా చేస్తున్నారు. ఇలాంటి వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాల్సి ఉన్నా, పోలీస్‌స్టేషన్‌ల ఆవరణలోనే సెటిల్‌మెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి నాయకులపై కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఉంది.



సాబూరిపరిశ్రమలో ప్రమాదం సంభవించిన కెమికల్ ట్యాంక్

కుటుంబ సభ్యులకు పెన్షన్ ఇవ్వాలి



మదన్‌గౌడ్ కార్యాలయంలో పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు

షాపూర్‌నగర్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామిక వాడలో బుధవారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందిన ఘటనపై గురువారం పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు షాపూర్‌నగర్‌లోని కార్మిక నాయకుడు మదన్‌గౌడ్ కార్యాలయంలో చర్చించారు. పరిశ్రమలో విధులు నిర్వహిస్తూ మృత్యువాత పడిన రామ్, లక్ష్మణ్‌లకు నష్టపరిహారంతో సహా పెన్షన్ వచ్చే విధంగా పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ షాపూర్‌నగర్ వచ్చిన సందర్భంగా కమిషనర్‌కి అన్ని వివరాలు వెల్లడించారు. మృతుల కుటుంబ సభ్యులకు పెన్షన్ వచ్చేలా మదన్‌గౌడ్ పీఎఫ్ కమిషనర్‌కు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావుకు విన్నవించారు. బాధితులకు తప్పని సరిగా అన్ని సౌకర్యాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు అన్ని పరిశ్రమల్లో పీఎఫ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా మదన్‌గౌడ్ కార్యాలయానికి వచ్చి నివేదిక తీసుకొన్న ఇన్‌స్పెక్టర్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. కార్మికులకు న్యాయం చేస్తున్నందుకు కార్మికులంతా కృతజ్ఞతలు తెలియజేశారు.

చెత్త తరలింపు రిక్షాల పంపిణీ



రిక్షాలను పంపిణీ చేస్తున్న డీసీ మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గాజులరామారం సర్కిల్ ఉపకమిషనర్ మల్లారెడ్డి సూచించారు. గురువారం సర్కిల్ కార్యాలయం ఆవరణలో పారిశుధ్య కార్మికులకు దాదాపు 50 చెత్త తరలింపు రిక్షాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గంజేందర్‌బాబు, చందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ఫ్లెక్సీ

- పట్టించుకోని కమిషనర్



కొంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న బీఆర్ఎస్ ఫ్లెక్సీ

దుండిగల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీ దర్శనం ఇస్తోంది. అన్ని వర్గాలు, నాయకులు, కార్యకర్తలకు మున్సిపల్ కార్యాలయం ప్రతీ చిన్న పనికి వేదికగా ఉంటోంది. మామూలుగా వీధిలో గాని, రోడ్డు మీద గాని ఎవరైన తమ అవసరం కోసం ఫ్లెక్సీలు వేస్తే ఆగమేఘాల మీద సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ ఆదేశాలంటూ తొలగిస్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా కూడా ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ ఫ్లెక్సీలను తొలగింపజేయడంలో నిర్లక్ష్యం ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది. కొంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిని ఫ్లెక్సీల తొలగింపుపై నిబంధనలు పాటించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు.

లీకేజీలకు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



లీకేజీలకు మరమ్మతులు చేస్తున్న జలమండలి సిబ్బంది

షాపూర్‌నగర్,అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): లీకేజీలవల్ల తాగు నీరు రోడ్డు పాలు అని గురువారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానానికి జలమండలి అధికారులు స్పందించారు. లీకేజీలకు మరమ్మతులు చేపట్టారు. గాజులరామారం ప్రధాన రహదారిలో బొంబాయి హోటల్, షాపూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రి మూలమలుపు లీకేజీ కావడంతో మరమ్మతులు చేపట్టారు.

అధికారిక సమావేశంలో మేయర్, కార్పొరేటర్ల భర్తలు



అధికారిక సమావేశంలో అనధికారిక నాయకులు

నిజాంపేట్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో గురువారం జరిగిన అధికారిక సమావేశంలో మేయర్ భర్త గోపాల్‌రెడ్డితో పాటు మరో ఇద్దరు కార్పొరేటర్ల భర్తలు వెంగయ్య చౌదరి, జగన్ యాదవ్ పాల్గొనడం చర్చ నీయాంశంగా మారింది. నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలారెడ్డి అధ్యక్షతన డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ కార్పొరేటర్లు, అధికారులతో గురువారం పెండింగ్ దశలో ఉన్న పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ఆగం పాండు, శ్రీరాములు, వీరేందర్‌రెడ్డి, కాసాని సుధాకర్, దివాకర్, మహిళా కార్పొరేటర్లు ఈ సమా వేశంలో పాల్గొన్నారు.

నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలారెడ్డి, డిప్యూటీ మేయర్ అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో అధికారులు, కార్పొరేటర్లు మాత్రమే పాల్గొనాలి. కానీ ఇక్కడ మేయర్ భర్త కొలన్ గోపాల్‌రెడ్డి, 13వ డివిజన్ కార్పొరేటర్ భర్త జగన్‌యాదవ్, 14వ డివిజన్ కార్పొరేటర్ రాజేశ్వరి భర్త వెంగయ్య చౌదరి అనధికారి కంగా, అధికారిక కార్యక్రమంలో పాల్గొనడం చర్చకు దారితీస్తోంది.

లోపల సమావేశం జరుగుతున్న సమయంలోనే ఈ ముగ్గురు ఈ కార్యక్రమంలో పాల్గొనడంపై ఇదేం సమావేశమంటూ ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొంపల్లి మున్సిపల్‌లోని రూ. 61లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. రూ. 10 లక్షలతో 10వ వార్డులో పార్కు సుందరీకరణ, రూ. 10లక్షలతో 14వ వార్డులో ఓపెన్ జిమ్ ఏర్పాటు, 15వ వార్డులో రూ.1లక్షలతో సీసీ రోడ్డు, 17వ వార్డులో రూ.24 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ప్రభుత్వ పథకాలు అందించాలి



కొంపల్లిలో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు

దుండిగల్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపల్‌లో అధికారులు బీఆర్ఎస్ తొత్తులుగా మారి, ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నట్టు భ్రమలో ఉన్నారని కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భైరి ప్రశాంత్‌గౌడ్ అన్నారు. కొంపల్లి మున్సిపల్‌లో ఏఎం ఆర్ గార్డెన్‌లో ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ కమిటీ సభ్యులు ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీల్లో రూ. 2వేల 5 వందల మహాలక్ష్మి, రూ. 5 వందల గ్యాస్ సిలెండర్‌లు, యువవికాసం పథకానికి రూ. 4వేలు, రైతుబరోసా,గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను అమలు చేశారన్నారు. మున్సిపల్‌లోని ప్రతీ వార్డుల్లో నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు చేరే విధంగా నాయకులు కృషి చెయాలన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శివకుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ జెమ్మిదేవేందర్, ఫాక్స్ డైరెక్టర్ నరేందర్, వార్డు సభ్యులు కావలి గోపాల్, సన్నా శ్రీనివాస్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఇబ్రహీమ్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నాగరాజుయాదవ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు సహకారం అందించాలి

ఖైల్‌కాలనీ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం.. అభివృద్ధి పనులకు బీహెచ్‌ఈఎల్ యాజమాన్యం సహకారం అందించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.బి.రాజాకు వినతిపత్రం అందజేశారు. కాలనీలో పరిపాలన భవనంలో ఉన్నతాధికారులతో కలిసి పలు సమస్యలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతుండగా ఎస్టేట్ అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. విద్యుత్‌నగర్‌లో అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణం, కాలనీ ముఖద్వారం వద్ద ఉన్న ఆలయానికి వెళ్లే రహదారిని మూసివేయడం, అన్నమయ్య కాలనీ, బిమ్యాక్ సొసైటీ వద్ద రహదారుల మరమ్మతుల పనులకు అడ్డంకులు సృష్టించడం సబబుకాదన్నారు. ఎస్టేట్ అధికారుల అభ్యంతరాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయంపై ఈడీ కె.బి. రాజా సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

కెమికల్ వ్యర్థాలను తగులబెట్టొద్దు



మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

జీడిమెట్ల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కెమికల్ కంపెనీల నుంచి వ్యర్థాలను తీసుకొచ్చి హెచ్ఎంటీ మైదానంలో తగుల బెడుతున్నారని, దీంతో దుర్వాసన వస్తోందని సుభాష్‌చంద్రబోస్ నగర్-ఏవాసులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌కు నవయుగ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. విషవాయువులను పీల్చి అనారోగ్యం పాలవుతున్నామని వెంటనే అరికట్టాలని కోరారు. చర్యలు తీసుకుంటామని శ్రీశైలంగౌడ్ హామీ ఇచ్చారు. జహంగీర్ హుస్సేన్ బలరాం, రాజు, సలీం పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ వార్షిక వేడుకలు



అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ఫతేనగర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట, ఫతేనగర్‌లో ఉన్న పోచమ్మ ఆలయ వార్షిక వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కృష్ణారావుకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, గౌసొద్దీన్, వేణు, రాము, విష్ణు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలను పరిష్కరించండి



పీవీ ఎన్‌క్లేవ్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని సకాలంలో పూర్తి చేయాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్ అధికారులకు సూచించారు. గురువారం ఉదయం ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధిలోని పీవీ ఎన్‌క్లేవ్‌లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు తదితర సమస్యలున్నాయని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన అధికారులకు వివరించారు. కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఉష, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, కాలనీవాసులు నారాయణరావు, వేణుగోపాల్, సుధాకర్, విజయ్‌కుమార్, మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

కంపుకొడుతున్న సర్కిల్ కార్యాలయాలు



కార్యాలయం ఆవరణలో పేరుకుపోయిన మురుగు



ముక్కు మూసుకున్న సిబ్బంది

కుత్బుల్లాపూర్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జీహెచ్ఎంసీ జంట సర్కిళ్లల్లో మురుగు కంపు కొడుతోంది. ఎనిమిది డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చూడాల్సిన అధికారులే తమ కార్యాలయాన్ని మురికి కూపంగా ఉంచడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. సర్కిల్ కార్యాలయం ఆవరణలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం, పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు, దుర్వాసన వస్తుండడంతో వివిధ పనులపై వస్తున్న ప్రజలు, సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముక్కులు మూసుకుని తిరగాల్సిన దుస్థితి నెలకొంది. ఏసీ గదుల్లో కూర్చుంటున్న ఉన్నతాధికారులకు ఈ మురుగు వాసన రావడం లేదా.. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తమ కార్యాలయాన్నే పరిశుభ్రంగా ఉంచుకోలేని అధికారులు ప్రజలకు ఏమి సేవ చేస్తారని ప్రజలు అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా కార్యాలయాల ఆవరణాలను, కార్యాలయం లోపల పరిశుభ్రంగా ఉంచుడానికి ప్రయత్నాలు చేస్తారా. పారిశుధ్య వ్యవస్థపై ఇద్దరు కమిషనర్లు చర్యలు తీసుకుంటారా లేదా వేచిచూలి.